www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక





సోమవారం | 21-10-2024 | సంపుటి: 14 | సంచిక: 271 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# గ్రూప్-1 మెయిన్స్‌పై పట్టువీడని సర్కారు

**వాయిదా కోసం అభ్యర్థులు,నిరుద్యోగుల డిమాండ్.. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**

- తమకు అన్యాయం జరుగుతుందంటూ మళ్లీ రోడ్డెక్కిన అభ్యర్థులు
- అభ్యర్థులకు బాసటగా ప్రతిపక్షాలు.. వాయిదా వేస్తే నష్టమేంటనే ప్రశ్నలు
- అన్యాయం జరగకపోతే ఆందోళనలను ఎందుకు అణచివేస్తున్నారన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- భేషజాలకు పోకుండా వాయిదా వేయాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ డిమాండ్
- ఎవరికి నష్టం జరగదని టీపీసీసీ చీఫ్‌గా భరోసా ఇస్తున్నానన్న మహేశ్‌గౌడ్
- పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసిన టీజీపీఎస్సీ .. పిటిషన్‌ను నేడు విచారించనున్న సుప్రీంకోర్టు

హైదరాబాద్: .. గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షల విషయంలో ఇరుపక్షాలు పట్టువీడని పరిస్థితి. పరీక్షలను వాయిదా వేయాల్సిందేనంటూ నిరుద్యోగులు, అభ్యర్థులు ఓ వైపు ఆందోళనలను కొనసాగిస్తుండగానే.. మరోవైపు పరీక్షల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసేసింది. జీవో 29 కారణంగా రిజర్వుడ్ కేటగిరీల వారికి నష్టం జరుగుతుందని అభ్యర్థులు మొత్తుకుంటుంటే.. అలాంటిదేమీ లేదంటూ ప్రభుత్వం ముందుకెళు తోంది. ఎట్టి పరిస్థితుల్లో పరీక్షలు వాయిదా వేయాల్సిందేనంటూ ఆదివారం నిరుద్యోగులు, అభ్యర్థులు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాలో బైఠాయించినా..



## సమీక్షలు పూర్తి.. నిర్ణయమే తరువాయి

- జీవో 317పై సీఎంకు తుది నివేదిక ఇచ్చిన మంత్రివర్గ ఉపసంఘం
- స్థానికత ఆధారంగా ఉద్యోగుల కేటాయింపుపై కీలక సూచనలు
- స్పౌజ్, మ్యూచువల్, అనారోగ్య సమస్యల కేటగిరీ దరఖాస్తులకు త్వరలో మోక్షం!

హైదరాబాద్: రాష్ట్రంలో నూతన జోనల్ విధానం మేరకు ఉద్యోగుల కేటాయింపులపై వచ్చిన వినతుల పరిష్కారానికి ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం పరిశీలన పూర్తయింది.

2లో



## ఇందిరమ్మ ఇళ్ల అర్హులను తేల్చనున్న యాప్


- ఇప్పటికే ప్రధానమంత్రిఆవాస్ యోజనకు ఉపయోగిస్తున్న కేంద్రం
- ఆ యాప్‌నే వినియోగించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- పట్టణ ప్రాంత లబ్దిదారుల ఎంపికకు మరో యాప్

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తుదారుల్లో ఎవరు అర్హులు..ఎవరు కాదు అన్న విషయాన్ని ఓ యాప్ తేల్చనుంది. అర్హత ఉంటే దరఖాస్తు ప్రాసెస్ ముందుకు సాగుతుంది..లేకుంటే డిలీట్ అవుతుంది. రాష్ట్ర అధికారులు ఈ యాప్ ఆధారంగా త్వరలో సర్వే ప్రారంభించబోతున్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ కాదు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు దీన్ని తయారు చేసింది.











# సమీక్షలు పూర్తి.. నిర్ణయమే తరువాయి

(మొదటి పేజీ తరువాయి)

వినతులపై పలుమార్లు సమీక్షలు నిర్వహించడంతో పాటు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నుంచి సూచనలు పరిగణనలోకి తీసుకుని రూపొందించిన నివేదికను ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి సమర్పించింది. రాష్ట్రంలో నూతన జోనల్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వం ఉద్యోగుల కేటాయింపులు జరిపేందుకు జీవో 317ను తీసుకొచ్చింది. ఈ ఉత్తర్వుల ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలు ఉద్యోగుల కేటాయింపులు జరిపాయి. జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్లలోని ఉద్యోగులను జీవో 317 ప్రకారం కేటాయించారు.అయితే స్థానికతను పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా కేటాయింపులు జరపడంతో తీవ్రంగా నష్టపోయామనే భావనతో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు న్యాయపోరాటానికి దిగారు. దీంతో గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో జీవో 317 బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. తర్వాత అధికారంలోకి రావడంతో దీనిపై ప్రత్యేకంగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కమిటీలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉన్నారు.ఈ కమిటీ ప్రభుత్వ శాఖలతో పలుమార్లు సమావేశమైంది. అదేవిధంగా ప్రత్యేక వెబ్‌పోర్టల్ ద్వారా ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించింది. వాటిని ఆయా శాఖలకు పంపడంతో పాటు, సమస్యాత్మకంగా లేని వాటిని పరిష్కరించడానికి చర్యలు చేపట్టింది. ప్రభుత్వ స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సినవి, కొన్ని ఇతర స్థాయిలోనివి మినహా మిగిలిన దరఖాస్తులను ఇప్పటికే పరిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలతో నివేదిక ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు వివిధ వర్గాల నుంచి సేకరించిన అభిప్రాయాలతో రూపొందించిన నివేదికను దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు.. ముఖ్యమంత్రికి సమర్పించారు.

**ఆ మూడు కేటగిరీలకు ఉపశమనం!**

ముడు కేటగిరీల్లోని ఉద్యోగులకు సత్వర ఉపశమనం కల్పించాలని కమిటీ ప్రభుత్వానికి సూచించినట్లు తెలిసింది. స్పౌజ్, పరస్పరం (మ్యూచువల్), అనారోగ్య



సమస్యల కేటగిరీలకు సంబంధించినవి దాదాపు 4 వేల వరకు దరఖాస్తులు ఉండగా.. వాటన్నింటినీ పరిష్కరించాలని సూచించినట్లు తెలిసింది. ఈ క్రమంలో వారం, పదిరోజుల్లో ఈ మూడు కేటగిరీల వారికి ఉపశమనం లభించనుంది. ఇక స్థానికత విషయంలో పలు అభ్యంతరాలు వచ్చాయి. అయితే కొత్త జిల్లాల నేపథ్యంలో జరిగిన మార్పులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, వారి స్థానికతను కూడా నిర్ధారించాలని సూచించినట్లు తెలిసింది. మిగిలిన కేటగిరీలకు సంబంధించి పలు సూచనలు కూడా చేసినట్లు సమాచారం. వెబ్‌పోర్టల్‌కు వచ్చిన దరఖాస్తులన్నీ సంబంధిత ప్రభుత్వ శాఖలకు అందగా.. వాటిని ఆయా శాఖల ఉన్నతాధికారులు ఇప్పటికే పరిశీలించి కేటగిరీల వారీగా విభజించారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. కాగా ఈ నెల 26న జరిగే కేబినెట్ భేటీలో ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# గ్రూప్-1 మెయిన్స్‌పై పట్టువీడని సర్కారు

(మొదటి పేజీ తరువాయి)

గాంధీభవన్ ముట్టడికి ప్రయత్నించినా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఆందోళన చేస్తున్నవారిని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. కనీసం అభ్యర్థులు ప్రెస్‌మీట్ పెట్టి తమ ఆవేదన చెప్పుకొనేందుకు కూడా అనుమతించలేదు.

**ప్రతిపక్షాల మద్దతుతో..**

ఆందోళన తెలుపుతున్న అభ్యర్థులు, నిరుద్యోగులకు ప్రతిపక్షాలు బాసటగా నిలిచాయి. గ్రూప్%-%1 పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమిటని బీఆర్ఎస్, బీజేపీ నేతలు ప్రశ్నించారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికలకు ముందు అశోక్‌నగర్‌కు వచ్చిన రాహుల్‌గాంధీ నిరుద్యోగ యువతకు చెప్పిందేమిటి? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పుడు చేస్తోందేమిటని నిలదీశారు. ఇక బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ కూడా ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోవడం ఎందుకని, పరీక్షలను వాయిదా వేసి తప్పులను సరిదిద్దితే వచ్చిన నష్టమేంటని నిలదీశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. మెయిన్స్‌కు అభ్యర్థుల ఎంపికలో ఏ ఒక్క వర్గానికీ నష్టం జరగలేదని, భవిష్యత్తులోనూ నష్టం జరగకుండా చూస్తానని టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో భరోసా ఇస్తున్నానని ప్రకటించారు. ఇక నిరుద్యోగుల ఆందోళనలను పట్టించుకోకుండా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) సోమవారం నుంచి గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసింది. అభ్యర్థుల ఆందోళనల నేపథ్యంలో.. పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేందుకంటూ పరీక్షా కేంద్రాల వద్ద పెద్ద




ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**నేడు సుప్రీంకోర్టులో విచారణ**

గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ నిరుద్యోగులు, అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరపనుంది. అటు విద్యార్థుల ఆందోళన, ఇటు రాష్ట్ర ప్రభుత్వ పట్టుదల మధ్య.. కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందన్నది ఉత్కంఠగా మారింది.

# నయా చాంప్ న్యూజిలాండ్




అక్టోబర్ 20, 2024..న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో మరుపురాని రోజు. ఓవైపు పురుషుల జట్టు 36 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌లో భారత్‌పై టెస్టుల్లో చారిత్రక విజయం సాధిస్తే..మరోవైపు తామేం తక్కువ కాదన్నట్లు మహిళలు కొత్త చరిత్ర లిఖించారు. ఏండ్లుగా ఊరిస్తూ వస్తున్న టీ20 ప్రపంచకప్ టోర్నీని ఎట్టకేలకు ఒడిసిపట్టుకున్నారు. మెగాటోర్నీకి ముందు వరుస పరాజయాలతో కనీసం లీగ్ దశనైనా దాటుతుందా అన్న అంచనాలను తలక్రిందులు చేస్తూ పొట్టి ప్రపంచకప్‌లో నయా చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం ఫైనల్లో నిరుటి రన్నరప్ దక్షిణాఫ్రికాను మట్టికరిపిస్తూ కివీస్ తొలిసారి ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడింది. అమెలియా కెర్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కివీస్ చారిత్రక విజయంలో కీలకమైంది.

దుబాయ్: న్యూజిలాండ్ మహిళల జట్టు కొత్త చరిత్ర లిఖించింది. కలగా మిగిలిన ఐసీసీ ట్రోఫీని ఎట్టకేలకు నెరవేర్చుకుంది. ఆదివారం జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో న్యూజిలాండ్ 32 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించింది. తొలుత న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 158/5 స్కోరు చేసింది. అమెలియా కెర్(38 బంతుల్లో 43, 4ఫోర్లు), బ్రూక్ హాలిడే(38), సుజి బేట్స్ (32) రాణించారు. మాల్బా(2/31)రెండు వికెట్లు తీయగా, కాకా, ట్రైయాన్, డికెర్క్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 126/9 స్కోరుకు పరిమితమైంది.అమెలియా కెర్ (3/24), రోసిమెరీ(3/25) మూడు వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించారు. కెప్టెన్ లారా వోల్వార్డ్(33) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. ఛేదనలో తొలుత దూకుడుగా ఆడిన దక్షిణాఫ్రికా..లారా నిష్క్రమణ తర్వాత వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి మరోమారు తాము చోకర్స్ అని చేతల్లో చూపెట్టింది. అమెలియా కెర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' దక్కించుకుంది. 2009, 2010లో రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ ఎట్టకేలకు 14 ఏండ్ల తర్వాత తమ చిరకాల కలను సాకారం చేసుకుంది.

**కెర్ ఆల్‌రౌండ్ షో:**

అంచనాలు లేకుండా బరిలోకి దిగి న్యూజిలాండ్ అద్భుతం చేసింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్..సమిష్టి ప్రదర్శనతో ఆకట్టుకుంది. 16 పరుగులకే జార్జియా(9) వికెట్ కోల్పోయిన కివీస్..బేట్స్, కెర్ బ్యాటింగ్‌తో గాడిలో పడింది. వీరిద్దరు సఫారీ బౌలింగ్ దాడిని సమర్థంగా నిలువరిస్తూ పరుగులు కొల్లగొట్టారు. రెండో వికెట్‌కు వీరిద్దరు కలిసి 37 పరుగులు జోడించారు. కెప్టెన్ డివైన్(6) నిరాశపరిచినా..బ్రూక్‌తో కలిసి కెర్ ఇన్నింగ్స్‌ను మళ్లీ చక్కదిద్దింది. సమయోచిత ఆటతీరుతో స్కోరుబోర్డుకు కీలక పరుగులు జతచేసింది. 14 పరుగుల తేడాతో వీరద్దరు ఔటైనా కివీస్ పోరాడే స్కోరు అందుకుంది.

**సంక్షిప్త స్కోర్లు**

న్యూజిలాండ్: 20 ఓవర్లలో 158/5(కెర్ 43, బ్రూక్ 38, మాల్బా 2/31, డిక్లెర్క్ 1/17), దక్షిణాఫ్రికా: 20 ఓవర్లలో 126/9(వోల్వార్డ్ 33, బ్రిట్స్ 17, కెర్ 3/24, రోసిమెరీ 3/25)

# ఫోర్ బ్రదర్స్ కోసమే ఫ్యూచర్‌సిటీ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోర్త్‌సిటీ, ఫ్యూచర్ సిటీ అని చెప్పుకొని రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసి దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బొంగ్లూర్ సమీపంలో ఆదివారం నిర్వహించిన అలయ్‌బలయ్ (దసరా సమ్మేళనం) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్మా సిటీని రద్దు చేస్తే రైతుల నుంచి తీసుకున్న భూములు తిరిగివ్వాలని డిమాండ్ చేశారు. త్వరలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి ఫార్మాలో భూములు కోల్పోయిన 9 గ్రామాల్లో పర్యటించి రేవంత్‌రెడ్డి చేస్తున్న మోసాలను ప్రజలకు విడమరిచి చెబుతామన్నారు. పండుగలన్నీ కల తప్పాయి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ పండుగకు చీరలు లేవని, దసరా పండుగ కళ తప్పిందని, వినాయక చవితి కూడా పండుగలా లేదని కేటీఆర్ దుయ్యబట్టారు. ప్రభుత్వంలోకి రాక ముందు రేవంత్‌రెడ్డి మూడు పంటలకు రైతుబంధు ఇస్తానని చెప్పాడని, అయితే, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాత్రం ఖరీఫ్‌కు పైసలు లేవని చెప్పడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి అని అభివర్ణించారు. చిట్టినాయుడు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టడంతోనే సరిపోయిందని ఎద్దేవా చేశారు.కార్యక్రమంలో మాజీ మంత్రి సబితారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్టు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పెట్టిన పోస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ చేసినట్టు ఇచ్చిన ప్రకటనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించిన చిత్రాన్ని వాడిన రీతిలోనే రుణమాఫీ జరిగిన రైతుల లెక్క విషయంలోనూ ముఖ్యమంత్రి ఏఐ టెక్నిక్ వాడారంటూ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న 40 లక్షల మంది రైతులు అనే సంఖ్య ఏఐ (ఎనుముల ఇంటెలిజెన్స్)తో రేవంత్‌రెడ్డి రూపొందించిందేనని ఎద్దేవా చేశారు. మలేషియా తెలంగాణ అసోసియేషన్ ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆ అసోసియేషన్ ఆహ్వానించింది. నవంబర్ 9వ తేదీన మలేయాలోని కౌలాలంపూర్‌లో జరిగే ఈ ఉత్సవాలకు అక్కడి తెలంగాణవాసులు పెద్దఎత్తున హాజరవుతారని తెలిపింది. కేటీఆర్‌ను ఆయన నివాసంలో మలేయా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి, మాజీఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కలిసింది.

# ఇదేమి రాజ్యం బాబూ?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడలేకపోతున్నారు. మహిళలు, బాలికలకు రక్షణ కూడా ఇవ్వలేకుపోతున్నారు. ఇదేమి రాజ్యం చంద్రబాబూ? రోజూ ఏదోచోట హత్యాచారాలు, హత్యలు, వేధింపులు సర్వసాధారణమైపోయాయి. బద్వేలులో కాలేజీ విద్యార్థినిపై పెట్రోలు పోసి నిప్పు అంటించి ప్రాణాలు తీసిన ఘటన అత్యంత హేయం, దుర్మార్గం. బాధిత కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నా. ఈ ఘటన వెనుక రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థల వైఫల్యం కూడా ఉంది. ఒక పాలకుడు ఉన్నాడంటే ప్రజలు ధైర్యంగా ఉండాల్సిందిపోయి నిరంతరం భయపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. వైఎస్సార్‌సీపీ మీద కక్షకొద్దీ మా పథకాలను, కార్యక్రమాలను ఎత్తివేస్తూ రాష్ట్రం, ప్రజలమీద చంద్రబాబు కక్ష సాధిస్తున్నారు

ఇది అన్యాయం కాదా? వైఎస్సార్‌సీపీ హయాంలో మహిళలు, బాలికల భద్రతకు పూర్తి భరోసానిస్తూ తీసుకొచ్చిన విప్లవాత్మక 'దిశ' కార్యక్రమాన్ని ఉద్దేశపూర్వకంగా నీరుగార్చడం దీనికి నిదర్శనం కాదా? తద్వారా మహిళల భద్రతను ప్రశ్నార్థకం చేసిన మాట వాస్తవం కాదా? 'దిశ' యాప్‌లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కినా, చేతిలో ఉన్న ఫోన్‌ను ఐదుసార్లు అటూ ఇటూ ఊపినా వెంటనే కమాండ్ కంట్రోల్ రూమ్‌కు, అక్కడ నుంచి దగ్గర్లో ఉన్న పోలీసులకు సమాచారం వెళ్తుంది. వెంటనే పోలీసులు వారికి ఫోన్ చేస్తారు.ఫోన్ ఎత్తకపోయినా లేదా ఆపదలో ఉన్నట్లు ఫోన్లో చెప్పినా ఘటనాస్థలానికి నిమిషాల్లో చేరుకుని రక్షణ కల్పించే పటిష్ట వ్యవస్థను మీరు (చంద్రబాబు) ఉద్దేశపూర్వకంగా నీరుగార్చలేదా? 'దిశ' ప్రారంభం నుంచి 31,607 మంది మహిళలు, బాలికలు రక్షణ పొందితే దాన్ని ఎందుకు దెబ్బతీశారు చంద్రబాబూ? 1.56 కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకుని భరోసా పొందుతున్న 'దిశ'పై రాజకీయ కక్ష ఎందుకు? దిశ కార్యక్రమాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేకంగా 13 పోక్సో కోర్టులు, 12 మహిళా కోర్టులు, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశాం. ప్రత్యేకంగా ప్రతి జిల్లాలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించాం. 900 బైక్‌లు, 163 బొలేరో వాహనాలను 'దిశ' కార్యక్రమం కోసమే పోలీసులకు అందించి పెట్రోలింగ్‌ను పటిష్ట పరిచాం. 18 'దిశ' పోలీస్‌స్టేషన్లను నెలకొల్పి 18 క్రైమ్ మేనేజ్‌మెంట్ వాహనాలను సమకూర్చాం. వీటిని పోలీస్ కమాండ్ కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం చేశాం. మా హయాంలో శాంతి భద్రతలపై నేను నిర్వహించిన సమీక్షల్లో 'దిశ' కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం. దీంతో పోలీసులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండేవారు. వీటన్నింటినీ నిర్వీర్యంచేసి ఏం సాధించాలనుకుంటున్నారు చంద్రబాబూ? ఇవాళ మీరు చేస్తున్నదల్లా మహిళల రక్షణ, సాధికారత కోసం అమలవుతున్న కార్యక్రమాలను, స్కీమ్‌లను ఎత్తివేయడం! ఇసుక, లిక్కర్ లాంటి స్కామ్‌లకు పాల్పడుతూ పేకాట క్లబ్బులు నిర్వహించడం! పోలీసు వ్యవస్థ కూడా అధికారపార్టీ అడుగులకు మడుగులొత్తుతూ ప్రతిపక్షంపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధింపులకు దిగడమే పనిగా పెట్టుకుంది. మహిళలు, బాలికలు, చిన్నారుల రక్షణ బాధ్యతలను విస్మరించింది.

## ఇందిరమ్మ ఇళ్ల అర్హులను తేల్చనున్న యాప్

దానినే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వినియోగించనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు చొప్పున మంజూరు చేసి రాష్ట్రవ్యాప్తంగా 4.16 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటిదశలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది చివరలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఇప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టబోతున్నారు. దీనికి సంబంధించి దసరా ముందు రోజు ఇందిరమ్మ కమిటీ మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రామ, పట్టణ స్థాయి కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీ సభ్యులు ఇందిరమ్మ పథకానికి అర్హులను తేల్చటంలో కీలకంగా వ్యవహరించాల్సి ఉంది. ఇందులో ఈ కమిటీ సభ్యుల కంటే.. ఓ యాప్ మరింత క్రియాశీలంగా వ్యవహరించబోతోంది.




జగద్గిరిగుట్ట సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నరసింహను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన జగద్గిరిగుట్ట యువ నాయకులు కొలుకుల జైహింద్, వివిధ బస్తీ నాయకులు

జగద్గిరిగుట్ట, ప్రజాజ్వాల:

## గిరిజనులకు మంత్రి పదవి కేటాయించాలి

### -జైపాల్ నాయక్

మెదక్, ప్రజాజ్వాల:

గిరిజనులకు వెంటనే మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు గడిచిన ఇంతవరకు మా లంబాడాలకు మంత్రి పదవి కేటాయించక పోవడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంలో మా లంబాడాలు కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో 12శాతం మంది గిరిజనులు ఉన్నా ఇప్పటివరకు మంత్రి పదవి ఇవ్వకపోవడం ఎన్నికల ముందు హామీలు ఇస్తూ ఎన్నికల తర్వాత గిరిజనులను విస్మరించడం సరికాదని గిరిజనులను ఓటు బ్యాంకుగానే వాడుకోకుండా గిరిజనులకు కూడా సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వం విస్తరించే క్యాబినెట్ లో నైనా మా లంబాడీలకు వెంటనే మంత్రి పదవి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా చెరుకూరి వాసు మనవరాలు పుష్ప అలంకరణ

కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:

గాజుల రామారం రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ నివాసి శ్రీ విశ్వకర్మ సోదరుడు చెరుకూరి వాసు మనవరాలు పుష్ప అలంకరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మురళీకృష్ణ, నారాయణ, సోమేశ్వరరావు, నాగేష్, జోగారావు, తిరుపతి, మన్మధ, సుబ్బారావు, చిన్న మురళి, శ్రీను, దళిబండ్ దుర్గారావు, శ్రీనివాస్, జనార్ధన్, లక్కోజి వారి కుటుంబ సభ్యులు,చెరుకూరి వాసు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఆశీర్వదించారు.

## ఎల్బీనగర్‌లో ఘనంగా 22వ పద్మశాలి దసరా మేళ




కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:

ఎల్బీనగర్ లో 22వ పద్మశాలి దసరా మేళ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేళలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పద్మశాల సంఘం అధ్యక్షులు శ్రీ ఏరా శంకరయ్య , కంది శ్రీరాములు, వడిచెర్ల మారుతి, లక్ష్మీనరసయ్య, కామిని శ్రీనివాస్, మేకల మల్లేష్, నారా వెంకటేష్, దేవులపల్లి యాదగిరి, దయ పెంటయ్య, వంగర విట్టల్ , వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పులకించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### -అందోల్ జెడ్పిహెచ్ఎస్ 2001-2002 బ్యాచ్ సంబరాలు




అందోల్, ప్రజాజ్వాల:

అందోల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణ ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో పులకించింది. 2001-02 సంవత్సరానికి చెందిన ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు అంతా కలిసి తమ తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉన్నత విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన మిత్రులు, జీవితంలో స్థిరపడిన చిన్ననాటి స్నేహితులను పలకరిస్తూ పాత జ్ఞాపకాలతో పరవశించిపోయారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయుల సేవలను స్మరించుకున్నారు. మిత్రులు ఒకరినొకరు పలుకరించుకొని ఆపసోపాలు తెలుసుకొని ఆత్మీయ అనుబంధాన్ని చాటుతూ సంబరాలు జరుపుకున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ ఏడుగుళ్ళ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

### -ధ్వజ స్థంభ మహోత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ,ప్రజాజ్వాల:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ధ్వజ స్థంభ మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ జనరల్ సెక్రెటరీ నారాయణ, లడ్డు, రజాక్, గురుమూర్తి, సువర్ణ, వరలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యమే మన బలం -నీలం మధు ముదిరాజ్

-పార్టీలకతీతంగా హక్కుల సాధనకు కృషి చేద్దాం

-కాంగ్రెస్ హయాంలో ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు, -బీసీ కులగణనతో సామాజిక న్యాయం

-ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి సిఎం రేవంత్ రెడ్డి చొరవ

-కులగణన తర్వాత ముదిరాజులను బీసీ డి నుండి బీసీ ఎ లోకి మార్చడానికి కృషి

-ముదిరాజ్ ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయించేలా చొరవ -నీలం మధు








పటాన్ చెరు,ప్రజాజ్వాల:

ఐక్యమత్యమే మన బలమని, పార్టీలకతీతంగా హక్కుల సాధనకు కృషి చేద్దామని నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఆదివారం మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం చక్రిపురం క్రాస్ రోడ్ సిరి గార్డెన్స్ లో కుషాయి గూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా నిర్వహించిన అలాయి బలాయి కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి లతో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొని ప్రసంగించారు. బీసీ కులగణనతో సామాజిక న్యాయం సాకారమైతుందని, ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుంటారని, కులగణన తర్వాత ముదిరాజులను బీసీ డి నుండి బీసీ ఎ లోకి మార్చడానికి కృషి చేస్తారని ముదిరాజ్ ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయించేలా చొరవ తీసుకుంటానని నీలం మధు తెలిపారు. హక్కుల సాధన కోసం, సామాజిక న్యాయం కోసం పార్టీలకతీతంగా ఐక్యమత్యంగా ముదిరాజ్ లందరు ఒక్క తాటి పైకి రావడం మన ఐక్యమత్యానికి నిదర్శనమని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండీడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు పండగ బాలు,పిట్టల నాగరాజ్, గడ్డల పాండు,జెడల శంకర్, పుర యాదగిరి,శ్రీకాంత్,హరి బాబూ,ముదిరాజ్ కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే..

-దేవాలయాల నిర్మాణాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ, -నీలం మధు ముదిరాజ్..

-తున్కి ఖల్సా గ్రామంలో ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ







పటాన్ చెరు,ప్రజాజ్వాల:

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం తున్కి ఖల్సా గ్రామంలో మత్స్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన స్థానిక ఇంచార్జ్ నర్సారెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ శ్రేణులతో పాటు నీలం అభిమానులు మధుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సర్వాంతర్యమి అయిన అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని అన్నారు. నూతన దేవాలయాల నిర్మాణాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందన్నారు. గ్రామాల్లో అమ్మవారికి నిర్వహించే బోనాలు, జాతరల వంటి ఉత్సవాలతో ప్రజలందరి మధ్య ఐక్యమత్యం అలవడుతుందన్నారు. అమ్మవారి దయతో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని అభిలాషించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు నీలం మధు కు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మోహన్, విద్యా కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సందీప్ రెడ్డి, కొండల్ రెడ్డి, సాయిగౌడ్, నర్సింహులు, రాజశేఖర్ రెడ్డి, శేఖర్, రవి, శ్రీను, ఉత్సవ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యార్మీ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో గ్యార్మీ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, పరశురామ్ గౌడ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కందాడి జ్యోత్స్నా శివారెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:



తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలిగా నియామకమైన కందాడి జ్యోత్స్న శివారెడ్డి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్యో త్స్న శివారెడ్డి, పిసిసి కార్మిక విభా గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్య క్షుడిగా నియమితులైన సుదర్శన్ రెడ్డిలకు కూన శ్రీశైలం గౌడ్ శాలు వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన కాసాని జ్ఞానేశ్వర్







కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:

నవంబర్ 13న కాసాని జ్ఞానేశ్వర్ తన కుమారుడు సాయి వివాహానికి హాజరు కావాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి వివాహ ఆహ్వాన పత్రికను అందచేశారు. ఆదివారం ఆయన కుటుంబ సమేతంగా కేసిఆర్ ను కలిసి ఆహ్వానించారు.

# ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై మృతి చెందిన ఎలక్ట్రిషన్

-కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం అందజేసిన ఎమ్మెల్యే కెపి వివేకానంద్





**కుత్బుల్లాపూర్,ప్రజాజ్యోతి:**
గత సంవత్సరం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన ఎలక్ట్రిషన్ కార్మికుడి కుటుంబానికి ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో నష్టపరిహారం అందజేశారు. మెదక్ జిల్లా చేగుంట మండలానికి చెందిన పాండ్యాల రాజా గౌడ్, భార్య నవ్యతో కలిసి బ్రతుకుదెరువు నిమిత్తం నగరానికి వచ్చి కుత్బుల్లాపూర్ లోని పద్మా నగర్ ఫేస్ -2లో నివాసం ఉంటున్నారు. అయితే ఇంట్లోని గోడలకు కరెంటు సప్లై అవుతుందని ఇంటి యజమాని ఏదులకంటి సురేఖ ద్వారా తెలుసుకున్న రాజా గౌడ్ విద్యుత్ సప్లై ను చెక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై మరణించారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా రూ.5లక్షలను మంజూరు చేయించారు. ఆ మొత్తంను మృతుడు పాండ్యాల రాజా గౌడ్ భార్య నవ్యకు నష్టపరిహారం చెక్కును అందజేశారు.

# కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో ప్రారంభమైన రోడ్డు పనులు



**కుత్బుల్లాపూర్,ప్రజాజ్యోతి:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని మిథులా నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడవటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నామని బస్తీ వాసులు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక నిధుల ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి నిదులు మంజూరు చేయించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు ఆయనకు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, వెంకటేష్, శ్రీధర్, ఎండి గఫ్ఫార్ , ఆమీర్, అజయ్, ఆర్కే టౌన్షిప్ కాలనీ వాసులు సంతోష్, వినయ్ కుమార్, ఉదయ్ ఉల్జీ ఉదయ ,భాస్కర్ మేకల వెంకన్న , రంగనాథ్ వెంకటాలపాటి, సతీష్ దేశాయ్ రెడ్డి, శశిధర్, రమేష్ ,నాగరాజు, మురళి వేణు ,శ్రీనివాస్, ధనంజయ్ వలిపీర్ తదితరులు పాల్గొన్నారు.




చంద్రగిరి నగర్ నివాసి ప్రధాన ఉపాధ్యక్షుడు సీనియర్ హిందీ ఉపాధ్యాయులు సయిద్ బుర్హన్ మొహియుద్దీన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, నవాబ్ మురళీకృష్ణ నరసింహ చౌదరి తదితరులు

# అయ్యప్పను కొలవడంతో ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి

-ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గారు..





**కుత్బుల్లాపూర్,ప్రజాజ్యోతి:**
అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్దిస్తాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు.ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీనివాస్ నగర్ నందు నిర్వహించిన అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిధిగా హాజరై హరిహర సుతుడైన అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ.. హరిహర సుతుడైన అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరుతాయన్నారు. అనంతరం అయ్యప్ప మాలదారులకు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి ( గురుస్వామి), శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున స్వామి (లాలు స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఇంద్రకుమార్ దేవ్, ఉంగరాల స్వామి, వెంకట్ రెడ్డి, దీపక్, హరి,యువ నాయకులు ఆనంద్ రెడ్డి, మాలధారణ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ప్రమాదకరమైనది మతోన్మాద పార్టీ బిజెపి

-సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



**పాలకుర్తి, ప్రజాజ్యోతి:**
బిజెపి మతోన్మాదుల పార్టీ అని దీనివలన దేశానికి అత్యంత ప్రమాదకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం పాలకుర్తి మండల మహాసభ తెలంగాణ రైతంగ సాయిధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సోమసత్యం అధ్యక్షత జరిగింది. మహాసభల సూచికగా ఐలమ్మ భవన్ నుండి గుడివాడ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం అమరవీరుల స్థూపం దగ్గర సిపిఎం జెండాను మోకు కనకా రెడ్డి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతానికి వీరోచిత పోరాట చరిత్ర ఉందన్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య యుద్ధాలను సృష్టిస్తుండగా కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం మాత్రం శాంతి స్థాపనకు కృషి చేస్తుందన్నారు. ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య ఉగ్రేన్- రష్యా మధ్య యుద్ధాలను అమెరికానే ప్రోత్సహిస్తుందని విమర్శించారు. లౌకిక రాజ్యాంగ ఉన్న మన దేశానికి బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలతో పాలిస్తుందని అన్నారు. దీనివలన భారత పౌరులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. యూపీఏ ప్రభుత్వానికి కమ్యూనిస్టులు మద్దతు పలికారని ఆ సమయంలో దేశ పేద ప్రజలకు ఉపయోగపడే అనేక చట్టాలు వచ్చాయన్నారు. అందులో ఉపాధి హామీ పథకం చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, కార్మిక చట్టాలు వచ్చాయన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో హైడ్రా పేరుతో పేద ప్రజల ఇళ్లను కూల్చుతుందని ఈ చర్యలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం ఎల్ల దీస్తుందనివిమర్శించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మునిగల రమేష్, కొడపాక యాకయ్య, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, ముస్క్ ఇంద్రారెడ్డి, చిట్యాల సంధ్యారాణి, కే. మల్లేష్, జంపయ్య, కొమురయ్య, శాంతమ్మ, కొమురయ్య, పద్మ, వెంకటమ్మ, ప్రవీణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

-బీసీ ఏ సామాజిక తరగతులకే కేటాయింపును అమలు చేయాలి..

-ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎదునూరి మదార్



**జనగామ జిల్లా, ప్రజాజ్యోతి:**
జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ప్రకారం బీసీ ఏ సామాజిక తరగతులకు కేటాయించి వారిని విస్మరించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి చైర్మన్ ను నియమించే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎదునూరి మదార్ అన్నారు.. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజక వర్గ కేంద్రంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకమండలి నియమాకం సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం జీవో విడుదల చేసిందని, ఇందులో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిసి ఏ సామాజిక తరగతులకు కేటాయించారన్నారు. కాగా నిబంధనలకు విరుద్ధంగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులను ఉల్లంఘించి బీసీ డీ చెందిన వ్యక్తి శివరాజు యాదవ్ ను ఏ విధంగా చైర్మన్ గా నియమిస్తారని అని ఉన్నతాధికారులను ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ సంబంధిత వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రొటేషన్ పద్ధతిలో బీసీ సామాజిక తరగతికి చెందిన వ్యక్తి చైర్మన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.. ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ ను అధికార కాంగ్రెస్ పార్టీ వాళ్లు తప్పుడు పద్ధతిలో, తుంగలో దొక్కడం చూస్తే బిసి ఏ సామాజిక తరగతులను అవమానపరిచే విధంగా ఉందన్నారు. ఇప్పటికైనా పునరా ఆలోచన చేసి శివరాజ్ యాదవ్ నియామకాన్ని రద్దు పరచి బిసి ఏ సామాజిక తరగతులకు చెందిన వారిని చైర్మన్ గా నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి కి, మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు పిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి (మహేంద్ర) సంఘం మండల అధ్యక్షులు రేపాల.అశోక్, నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు గొల్లపెల్లి.సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి జంపాల.కృష్ణ పాల్గొన్నారు.

# శిరస్త్రాణం పునర్జన్మనిస్తుంది:బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల చైర్మన్,కరస్పాండెంట్ వినోద్ జాదవ్

-500 శిరస్త్రాణాలు అందజేత.







**కుత్బుల్లాపూర్, ప్రజాజ్యోతి :**
శిరస్త్రాణం ధరిస్తే ప్రమాదాలు జరగకుండా పునర్జన్మణిస్తుందని బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల చైర్మన్,కరస్పాండెంట్ వినోద్ జాదవ్ అన్నారు.ఆదివారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి రంగారెడ్డినగర్ లో గల బ్రైట్ పాఠశాల క్యాంపస్ లో ఐసిఐసిఐ లంబర్ట్ సౌజన్యంతో "ట్రాక్స్-ఎస్" సొసైటీ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతోపాటు,వారి తల్లిదండ్రులకు సుమారు 500 శిరస్త్రానాలు సంస్థ ప్రతినిధి ఆరాధన జైన్ తో కలిసి అందజేశారు.ముందుగా రంగారెడ్డినగర్ ప్రధాన రోడ్డుపై శిరస్త్రానాలు ధరించి వాహనాలు నడిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వయోతారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు శివస్త్రాణాలు ధరించాలని ఇతరులకు కూడా దీని ప్రాధాన్యత చెప్పాలని విద్యార్థులకు సూచించారు. సృష్టిలో మనిషి ప్రాణం విలువ ఎంతో విలువైందని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు శిరస్త్రాణం ధరించక ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు.తమ పాఠశాలలో ఇటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంస్థ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ట్రాక్స్ 'ఎస్' సొసైటీ ఎన్జీవో సంస్థ ప్రతినిధి ఆరాధన జైన్ మాట్లాడుతూ రోడ్లపై ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ముందు, వెనుక కూర్చున్నవారు తప్పక శిరస్త్రాణాలు ధరించాలని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు నివారించడంలో శిరస్త్రాణం కీలక భూమిక పోషిస్తుందన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా (ట్రాక్స్ ఎస్ సొసైటీ ఎన్జీవో సంస్థ) ఆధ్వర్యంలో నగరంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు శిరస్త్రాణాలు అందజేశామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రైట్ యూరో కిడ్స్ ఇంచార్జ్ వికాస్ జాదవ్, పాఠశాల ఇన్చార్జి ఆయేషాబేగం, ఉపాధ్యాయులు ప్రభు, అంబిక,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీతో సర్జరీలు మరింత సులభతరంగా మారాయి

-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

-కొంపల్లిలోని "శ్రీ నందకా అడ్వాన్స్ సర్జరీ సెంటర్" ను ప్రారంభించిన కేటిఆర్



**కుత్బుల్లాపూర్,ప్రజాజ్యోతి:**
అడ్వాన్స్డ్ టెక్నాలజీతో సర్జరీలు మరింత సులభతరంగా మారాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ నందకా అడ్వాన్స్ సర్జరీ సెంటర్ ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట ్లాడుతూ.... నేటి రోజులలో అడ్వాన్స్డ్ టెక్నాలజీతో సర్జరీలు మరింత సులభతరంగా మాం ాయని, చికిత్స పొందుతున్న వ్యక్తి కూడా వేగంగా రికవరీ అయ్యేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రతిపక్ష నేత మధుసూదన చారి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యేలు కెపి వివేకానంద్ , మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, జిహెచ్ఎంసీ కార్పొరేటర్లు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా విభాగం నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "గేమ్ టైం" బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి వివేకానంద్







**కుత్బుల్లాపూర్,ప్రజాజ్యోతి:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం నందు నూతనంగా ఏర్పాటు చేసిన "గేమ్ టైం" బాక్స్ క్రికెట్ ను ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, రాజ్ కుమార్, మక్సూద్ అలీ పాల్గొన్నారు.